*This Question Paper contains 2 Printed Pages.*

**02T(A)**

# TELUGU, Paper - II

*(First language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under* ***Part-A*** *on a separate answer book.*
2. *Write the answers to the questions under* ***Part-B*** *on the question paper itself in the space provided and attach it to the answer book of* ***Part-A.***

---

## Part-A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I. అవగాహన ప్రతిస్పందన (15 మార్కులు)**

**1.** క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. **5**

(అ) అణువణువునా వెదికాడు హనుమంతుడు. ఎత్తైన శింశుపా వృక్షాన్ని ఎక్కాడు.

(ఆ) త్రికూట పర్వతం మీదున్న లంకకు చేరాడు హనుమంతుడు.

(ఇ) సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.

(ఈ) హనుమంతుడు మహానాదం చేస్తూ ఎడమ చేతితో లంకిణిపై ఒక్క దెబ్బ వేశాడు.

(ఉ) రాత్రి కాగానే పిల్లి ప్రమాణంలోకి తన శరీరాన్ని కుదించుకుని లంకలోకి ప్రవేశించాడు హనుమంతుడు.

**2.** క్రింది పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **5**

తలనుండు విషము ఫణికిని,
వెలయంగాఁ దోఁక నుండు వృశ్చికమునకున్
తల తోఁక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషముగదరా సుమతీ!

**ప్రశ్నలు:**

(అ) ఫణికి విషం ఎక్కడ ఉంటుంది?

(ఆ) 'సుమతి' శతకాన్ని రాసిన కవి ఎవరు?

(ఇ) దేనికి విషం తోకలో ఉంటుఃది?

(ఈ) ఖలునకు విషం ఎక్కడ ఉంటుఃది?

(ఉ) ఈ పద్యం ద్వారా మనకు ఏం తెలుస్తోంది?

3. క్రింది పేరాను చదివి ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. 5

పరశురాముడు దుష్టులైన క్షత్రియులను చంపుటకు పుట్టినవాడు. అతని చేతిలో ఎందరో రాజులు మరణించారు. ఒక్క శ్రీరాముడు మాత్రమే అతనిని ఓడించాడు. అప్పటి నుండి యుద్ధాలు మానేసి, మహేంద్ర పర్వతం మీద తపస్సు చేసుకుంటున్నాడు. అటువంటి వాడు గంగ కోరికపై భీష్మునికి యుద్ధవిద్యలు నేర్పాడు. భీష్ముడు పరశురాముని శిష్యుడు కనుక గురువు ఆజ్ఞాపించిన కార్యమును శిరసావహించి తీరతాడని అంబ నమ్మింది. ఏదోవిధంగా పరశురాముని అనుగ్రహం సంపాదించి భీష్ముని సాధించవచ్చని ఊహించింది.

**ప్రశ్నలు:**

1. క్షత్రియులను చంపుటకు పుట్టిన వాడెవరు?

   (అ) భీష్ముడు (ఆ) పరశురాముడు (ఇ) రాముడు (ఈ) అంబ

2. పరశురాముడు మహేంద్రగిరిపై ఎందుకు తపస్సు చేసుకున్నాడు?

   (అ) శ్రీరాముని చేతిలో ఓడినందుకు (ఆ) భీష్ముని చేతిలో ఓడినందుకు

   (ఇ) క్షత్రియులను చంపినందుకు (ఈ) భీష్మునికి గురువైనందుకు

3. భీష్ముడు గురు కార్యమును శిరసావహిస్తాడని నమ్మింది ఎవరు?

   (అ) అంబాలిక (ఆ) అంబిక (ఇ) చంద్రిక (ఈ) అంబ

4. తన కుమారునికి యుద్ధవిద్యలు నేర్పమని పరశురాముని కోరింది ఎవరు?

   (అ) గంగ (ఆ) సరస్వతి (ఇ) పార్వతి (ఈ) సుభద్ర

5. భీష్ముని గురువు ఎవరు?

   (అ) జమదగ్ని (ఆ) అత్రి (ఇ) ఇంద్రుడు (ఈ) పరశురాముడు

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (20 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2×2=4

4. విభీషణుని పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా వ్రాయండి.

5. అన్న శ్రీరాముని పాదుకలను అడగడంలో భరతుని ఆంతర్యమేమి?

(ఆ) క్రింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానం వ్రాయండి. 1×6=6

6. వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానం గురించి తెల్పండి.

   **లేదా**

   సీతాపహరణ వృత్తాంతాన్ని వ్రాయండి.

(ఇ) క్రింది వాటిలో ఏవేని **రెండు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 2×5=10

7. ఆనాటితో పోలిస్తే, నేటి వివాహపు వేడుకల్లో వచ్చిన మార్పులు ఏమిటి? వీటి గురించి విమర్శనాత్మకంగా మీ స్నేహితునికి లేఖ వ్రాయండి.

8. 'మహిళల రక్షణ – మన కర్తవ్యం' అనే అంశంపై కరపత్రం తయారుచేయండి.

9. నీకు నచ్చిన వ్యక్తి యొక్క 'మహోన్నత వ్యక్తిత్వం' గురించి వ్యాసం రాయండి.

**02T(B)**

# TELUGU, Paper - II

*(First language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

*Write the answers to the questions in this **Part-B** on the Question paper itself and attach it to the answer book of **Part-A**.*

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు నిర్దేశించిన స్థలాల్లోనే రాయాలి.
2. పూర్తి చేసిన ప్రశ్నపత్రాన్ని **Part - A** సమాధాన పత్రంతో జతపరచండి.

**III. భాషాంశాలు**

**(అ)** ఈ క్రింది వాక్యాలను ఆధునిక భాషలోకి మార్చండి. **2**

**1.** పరధనాపహరణము కంటె దిరియుట మంచిది.

(జ) ..............................................................................................................

**2.** మా సర్దారుఁడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె.

(జ) ..............................................................................................................

**(ఆ)** ఈ క్రింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చండి. **1**

**3.** కవిత్రయము మహాభారతమును రచించారు.

(జ) ..............................................................................................................

(ఇ) ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి. 2

4. 'నేను, నా పేరు, మా వూరు అంతా ఒక్కటి. రామగిరి', అని రామగిరి కేశవదాసుతో అన్నాడు.

(జ) ..............................................................................................................

(ఈ) ఈ క్రింది జాతీయాలను వివరించండి. 2

5. పురిటిలోనే సంధి కొట్టడం

..............................................................................................................

6. ఆరునూరైనా

..............................................................................................................

(ఉ) ఈ క్రింది పదాలనుపయోగించి అర్థవంతమైన వాక్యప్రయోగం చేయండి. 3

7. కడుపు మాడ్చుకొను :

..............................................................................................................

..............................................................................................................

8. డబ్బు గుంజడం :

..............................................................................................................

..............................................................................................................

9. వీక్షించు :

..............................................................................................................

..............................................................................................................

**(ఊ)** ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. 5

**10.** ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి కానీ పంటలు పండలేదు. [ ]

(ఇది ఏరకమైన వాక్యం?)

(అ) సంయుక్త వాక్యం

(ఆ) సంశ్లిష్ట వాక్యం

(ఇ) కర్తరీ వాక్యం

(ఈ) సామాన్య వాక్యం

**11.** చెట్లు పూతపూస్తే కాయలు కాస్తాయి. [ ]

(ఇది ఏరకమైన వాక్యం?)

(అ) అప్యర్థక వాక్యం

(ఆ) శత్రర్థక వాక్యం

(ఇ) చేదర్థక వాక్యం

(ఈ) హేత్వర్థక వాక్యం

**12.** వైద్యుడు రోగికి వైద్యం చేసినా అతడు బ్రతకలేదు. [ ]

(ఇది ఏరకమైన వాక్యం?)

(అ) తుమున్నర్థకం

(ఆ) అప్యర్థక వాక్యం

(ఇ) సంశ్లిష్ట వాక్యం

(ఈ) చేదర్థక వాక్యం

13. మీరు రావద్దు. [ ]

(ఇది ఏరకమైన వాక్యం?)

(అ) అనుమత్యర్థక వాక్యం

(ఆ) శత్రర్థక వాక్యం

(ఇ) నిషేధార్థక వాక్యం

(ఈ) సామాన్య వాక్యం

14. ఆహా! ఎంత బాగుందో! [ ]

(ఇది ఏరకమైన వాక్యం?)

(అ) ఆశ్చర్యార్థకం

(ఆ) విధ్యర్థకం

(ఇ) భావార్థకం

(ఈ) శత్రర్థకం

---